**Press release**
**14.09.2025**

## "Urbanization should be seen as an opportunity, not a problem"

## "Architects must explore socio-economic and technological solutions"– HMRL MD NVS Reddy

Hyderabad Metro Rail Limited (HMRL) Managing Director Mr. NVS Reddy has emphasized that the rapid urbanization should not be viewed as a challenge but rather as an opportunity for national development.

Speaking as the Chief Guest at the All India Architecture Reconnect Summit held in Hyderabad today, Mr. Reddy urged architects to leverage their technical expertise and develop innovative ideas to tackle issues such as population growth, environmental degradation, pollution control, and fast-paced urbanization. He stressed that solutions must be explored from both social and economic perspectives.

Highlighting that a majority of India's population still depends on agriculture, Mr. Reddy stated that overall development requires growth in the national GDP. Drawing a parallel with China, he suggested that by prioritizing the industrial sector and shifting a significant portion of the workforce from agriculture to industry, the process of urbanization can be utilised to accelerate India's growth trajectory.

Referring to Hyderabad Metro Rail as one of the successful public transport systems in the country, he attributed its popularity to several innovative measures. He asserted that robust public transport is the only sustainable solution to traffic congestion in cities.

Mr. Reddy called on the architects to combine modern technologies with traditional Indian design principles and usage of eco-friendly materials to make urban life simpler and more livable. He pointed out that poverty, lack of proper housing, and the absence of recreational public spaces in cities are often linked to rising crime rates. He therefore advocated the housing sector to be focused on affordability and inclusivity, while also developing pleasant parks and open spaces. Citing the example of Bogotá in Colombia, he encouraged architects to draw inspiration from its successful urban transformation.

Addressing the extreme conditions faced by cities—such as water scarcity in summer and urban flooding during monsoons—he called on architects to devise effective mitigation strategies. Referring to Singapore's rainwater harvesting initiatives, he stressed the need to conserve water, recharge groundwater levels, and integrate rainwater storage systems as an essential part of urban projects.

Mr. Reddy further underlined the importance of transit-oriented development. He suggested that along the metro corridors architects should promote high-rise residential complexes, commercial hubs and educational institutions, thereby reducing dependence on car travel. On the environmental front, he emphasized reducing carbon emissions, noting that Hyderabad Metro Rail has successfully implemented several energy-saving and eco-friendly practices that have won national and international awards.

"While urbanization grows rapidly, transportation challenges also rise in proportion. It is therefore essential for architects and construction experts to devise innovative solutions," he added.

Mr. Reddy highlighted that Hyderabad Metro Rail has gained immense popularity due to its comfortable travel experience, energy efficiency, and emphasis on women's safety. On this occasion, he also visited the exhibition stalls set up by various architectural firms showcasing their products and innovations.

---

పత్రికాప్రకటన
14.09.2025

"నగరీకరణ ఒక సమస్యగా కాకుండా అవకాశంగా మలుచుకోవాలి"
"సామజిక, ఆర్థిక కోణంలో సాంకేతిక పరిష్కారాలు అన్వేషించాలి" – ఆర్కిటెక్ట్ ల సదస్సులో
హెచ్ఎంఆర్ఎల్ ఎండీ శ్రీ ఎన్వీఎస్ రెడ్డి

శరవేగంగా పెరుగుతున్న నగరీకరణ ప్రక్రియను ఒక సమస్యగా కాకుండా దానిని దేశ అభివృద్ధికి ఒక అవకాశంగా చూడాలని హైదరాబాద్ మెట్రో రైల్ లిమిటెడ్ ఎండీ శ్రీ ఎన్వీఎస్ రెడ్డి అన్నారు. అధిక జనాభా, పర్యావరణ సమస్యలు, కాలుష్య నియంత్రణ, వేగంగా పెరుగుతున్న నగరీకరణ వంటి సవాళ్లను ఎదుర్కోడానికి ఆర్కిటెక్ట్ లు తమ సాంకేతిక పరిజ్ఞానంతో వినూత్న ఆలోచనలు చేయాలని తెలిపారు. వీటికి సామజిక, ఆర్థిక కోణంలో సాంకేతిక పరిష్కారాలను అన్వేషించాలని ఆయన సూచించారు. ఈ రోజు హైదరాబాద్ లో జరిగిన అఖిల భారత 'ఆర్కిటెక్చర్ రికనెక్ట్ సమ్మిట్' లో అయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు.

మన దేశంలో అత్యధిక జనాభా ఇప్పటికీ వ్యవసాయంపై ఆధారపడి ఉందని, దేశం అన్ని విధాలా అభివృద్ధి చెందాలంటే దేశ స్థూల సంపద (జీడీపీ) పెరగాలని చెప్పారు. చైనా వలే పారిశ్రామిక రంగానికి ప్రాధాన్యత ఇచ్చి, వ్యవసాయ రంగం నుండి వీలైనంత మందిని పారిశ్రామిక రంగానికి మళ్లిస్తే నగరీకరణ ప్రక్రియలో భాగంగా మన దేశాభివృద్ధి మరింత శీఘ్రతరం అవుతుందని మెట్రో ఎండీ తెలిపారు.

హైదరాబాద్ మెట్రో రైల్ గొప్ప ప్రజా రవాణా వ్యవస్థగా అbత్యంత ఆదరణ పొందడానికి అనేక కొత్త ఆవిష్కరణలే కారణమని ఆయన అన్నారు. నగరాలలో ట్రాఫిక్ రద్దీ సమస్యకు మంచి ప్రజా రవాణా వ్యవస్థే సరైన పరిష్కారమని ఆయన చెప్పారు. ప్రస్తుతమున్న సాంకేతిక, డిజిటల్ వ్యవస్థలను సమర్థవంతంగా వినియోగించుకుంటూనే, సంప్రదాయంగా వస్తున్న సహజసిద్ధమైన భావనా నిర్మాణ సూత్రాలను జోడించి, ప్రజల జీవన విధానాన్ని మరింత సులభతరం చేయడంలో ఆర్కిటెక్ట్ లు తగు మార్గాలపై దృష్టి పెట్టాలన్నారు. నగరాలలో ఎక్కువగా ఉన్న పేదరికం, సరైన గృహ సదుపాయాలు లేకపోవడం, ఆహ్లాదకరమైన బహిరంగ ప్రదేశాలు లేకపోవడం వల్ల నేరాల సంఖ్య పెరుగుతోందని ఆయన అన్నారు. అందువల్ల గృహ నిర్మాణ రంగం అందరికీ అందుబాటులో ఉండాలని సూచించారు. ఆహ్లాదకరమైన వాతావరణంతో కూడిన పార్కులు, బహిరంగ ప్రదేశాలను అభివృద్ధి చేయాలని అన్నారు. ఇందుకు ఉదాహరణగా కొలంబియా లో ఉన్న బొగొటా నగరం గురించి ప్రస్తావిస్తూ, అద్భుతంగా సాధించిన ఆ నగరం అభివృద్ధి గాథను స్ఫూర్తివంతంగా తీసుకోవాలని ఆయన సూచించారు.

వేసవిలో నీటి ఎద్దడి, వర్షాకాలంలో వరదనీటి ముంపు వంటి విపరీత పరిస్థితులను నగరాలు చవిచూస్తున్నాయని, వీటికి ఆర్కిటెక్ట్ లు తగు పరిష్కార మార్గాలు ఆన్వేషించాలని అయన తెలిపారు. వర్షపు నీటిని పొదుపు చేయడంలో సింగపూర్ చేపట్టిన చర్యలను ప్రస్తావిస్తూ, భూగర్భ నీటి స్థాయిని పెంచేలా తగు మార్గాలను అన్వేషించాలని, వర్షపు నీటిని ఒడిసి పట్టుకునే నిర్మాణాలు తమ ప్రాజెక్టులలో అంతర్భాగం కావాలని ఆయన సూచించారు.

రవాణా ఆధారిత అభివృద్ధి పై ప్రత్యేక ఆలోచనలు చేయాలని, అందుకు అనుగుణంగా నగరాలలో మెట్రో మార్గాల వెంబడి బహుళ అంతస్తుల నివాస గృహాలను, కమర్షియల్ కాంప్లెక్సులను, విద్యా సంస్థలను అభివృద్ధి చేయాలని మెట్రో ఎండీ సూచించారు. పర్యావరణ పరిరక్షణలో ప్రధానంగా కర్బన ఉద్గారాలను తగ్గించడం ముఖ్యమని, హైదరాబాద్ మెట్రో రైల్ వ్యవస్థలో అటువంటి చర్యలను సమర్థవంతంగా అమలు చేస్తున్నామని ఆయన అన్నారు. తాము చేపట్టిన ఇంధన పొదుపు , పర్యావరణ హిత చర్యల వల్ల జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో అనేక అవార్డులను పొందడమే ఇందుకు తార్కాణమని చెప్పారు. నగరీకరణ గణనీయంగా పెరుగుతుంటే రవాణా పరమైన సమస్యలు కూడా అదే స్థాయిలో పెరుగుతున్నాయని, అందుకు దీటుగా నిర్మాణ రంగ నిపుణులు తగు పరిష్కార మార్గాలను శోధించాలని మెట్రో ఎండీ సూచించారు.

హైదరాబాద్ మెట్రో ఎంతో ఆదరణకు నోచుకోడానికి సుఖవంతమైన ప్రయాణం, ఇంధన పొదుపు, మహిళలకు తగు ప్రాధాన్యతను ఇవ్వడం ప్రధాన కారణమని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా వివిధ ఆర్కిటెక్ట్ సంస్థలు తమ ఉత్పత్తులను ప్రదర్శిస్తూ ఏర్పాటు చేసిన స్టాళ్ళ ను ఎండీ శ్రీ ఎన్వీఎస్ రెడ్డి సందర్శించారు.

<<>>




by Kömmerling




LIOLI
Porcelain by Caesarstone Ltd.
WHERE YOUR DREAM HOME
MEETS TIMELESS BEAUTY!
UV & HEAT RESISTANT
STAIN RESISTANT